తయారులో :

# సినీమా ... ఆరిందా

ఎన్నో విధాల, నాచేత ఒట్టు వేయించాడు సీతాయ్—ఈ విషయం ఎవ్వరితోనూ చెప్ప వద్దని బ్రతిమాలాడు. వాడికీ, నాకూ తప్ప యితరులకు ఎవ్వరికి తెలియదు—అసలు వాళ్లకి దీంతో ఏం ప్రసక్తి ఉంది కనుక.

"సీతాయ్, ఆయనభార్య చాలా అన్యోన్యంగా ఉంటారటగా—ప్రేమ పెళ్లిట—నిజమేనాండీ" అడిగింది సరోజ.

ముభావంగా ఊరుకున్నా. "ఎప్పు డడిగినా యింతే లెండి. చెపితే అరిగిపోతారా, ఏం! ఓ, యబ్బ స్నేహితులు, స్నేహితులు అందరికీ ఉన్నారు. ఎంత స్నేహం అయితే నేం భార్య దగ్గరకూడా దాచాలా!" ఇంకో విధంగా మెరుపుదాడి ప్రారంభమయింది.

"ఐతే, ఎవరి విషయం" అన్నా.

"మళ్ళీ మొదలా. ఇష్టం ఉంటే చెప్పండి, లేకపోతే, మానెయ్యండి. మరేం ఇబ్బంది లేదు. ఇందాకటినుంచి, ఆ సీతాయ్‌గార్ని గురించేగా చెప్పమంటోంది"

రచన :
కే. రా.

ఇక తప్పదు. కొద్దీ, గొప్పా—యీ రెండే సరిహద్దులు మా సరోజ కోపానికి. ఇవ్వాళ ఆ రెండింటినీకూడా దాటి ప్రవహిస్తోంది, కోపం నది.

"చెప్పాలంటావ్" అన్నా. చుర చుర చూసింది. వస్తుతః అందమైన మొఖం, దీంతో రాచ్చిప్పలా తయారయింది. సామాన్యంగా వ్యంగ చిత్రాల్లోకనిపించే హిట్లర్ ఆధారంగాచూస్తే వాడి చెల్లెలులాగా ఉంది.

"ఐతే,—సరే,—". చెప్పటం ప్రారంభించా...

అవి మేం చదువుకునే రోజులు. నేనూ, సీతాయ్, గిరిజ,...యింకా తాసిల్దార్ గారి అమ్మాయి...అంతాను.

ఏ విషయం ఐనాసరే సీతాయ్ నా దగ్గర దాచడు. అసలు నన్ను సలహా అడగందే, వాడు ఏపనీకూడా చెయ్యలేదు. మా ఊరికి జార నాట్య మండలివారు వచ్చి నాటకాలు వెయ్యటం ప్రారంభించారు. మొదటి నాటకం "తారణి". ఒక, పార్టీ వాళ్లు ఆ అమ్మాయిని—అంటే యిక్కడ నాటకంలో హీరోయిక—పతి అణాకానీ సరుకంటాను...ఎంతోమందితో, ఎన్నెన్నో ఘనకార్యాలు చేసిందిట.

చెయ్యలేదంటూరు రెండవపార్టీ. కర్రలు లేచాయి. బుర్రలు కంచు తప్పాలలాగా ఖంగున మోగాయి. నాటకం జరుగుతోంది.

ప్రక్కకి తిరిగి చూసా. సీతాయ్ పరారీ. అనుమానం తట్టింది...దానికి తోడు తాసిల్దార్ గారి అమ్మాయి లేదు. మొత్తానికి నాటకంలోని కామాన్స్, మావాడిలో, కమాన్స్‌లో వంకీలు తిరిగిన జుట్టులాగా హృదయాన్ని చేసిందన్న మాట.

ఇంటికి పోయాం. మర్నాడు టీ వేళకి చల్లగా ప్రభాకరశాస్త్రితో గదికి వచ్చాడు. మొక్కులు చెల్లించి కాఫీ హోటల్లో, దేవతార్చన చేసాం.

పుట్టి మునిగినట్టుగా శాస్త్రి, సైంటిఫిక్ కంపెనీకి, పోవాలన్నాడు. "ఇవ్వాళటికి ఎగకొడితే, ఏం, లే" అన్నా శాస్త్రితో.

"ఉద్యోగం ఊడిపోతుంది" సీతాయ్అన్నాడు-ఉస్; ఎంతప్రేమఉట్టిపడుతోందని. తన బాగుకే చెప్పాడనుకొని శాస్త్రి వెళ్ళిపోయాడు.

పార్కులో కూర్చున్నాం. సిగరెట్ల పొగలో సీతాయ్ అన్నాడు" చాలా దీక్షతో నాటకం చూసాలే"


"నీకన్నా నా...పోలుబయట మంచి నాటకం చూసావనుకుంటా"

సీతాయ్ నవ్వాడు. "అది కాదురా. ఆ తాసిల్దారుగారి అమ్మాయికి నామీద మొహబ్బత్ ఉందిట...నిన్న అదే చెప్పింది" అన్నాడు.

"ఇంకేం, కలిసిన సంబంధమేగా, ఇదివరకే మీ పెద్దల్లో సంప్రదింపులు జరిగాయన్నావ్...ఇక ఆలస్యం ఎందుకు"

ప్రేమ వెల్లడించటం ఆ అమ్మాయికేం తెలుసురా. ఇంకా అందులో సరిగ్గా ఏ, బి, సి, డి, లే రావు" అన్నాడు సీతాయ్.

తేనెటీగలు
తేనెను



చీమలు
బియ్యమును



కూడబెట్టుకుంటాయి

## కాని

వాటికి తిరిగి లభించేది అవి కూడబెట్టినది మాత్రమే-అది అయినా ఎవరూ దొంగిలించకుండా వుంటేనే!

# నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు కొనినట్లయితే

**కూడబెట్టిన యీ వత్తు డబ్బు 12 సంవత్సరాలలో నూటికి 50 వంతుల చొప్పున పెరుగుతుంది**

ఇవి 10. 50. 100. 500. 1000 రూపాయల ఖరీదులలో అమ్మబడును. 3 సంవత్సరాల తరువాత. వాటిపైవచ్చు వడ్డీతోసహా, వాటిని అమ్ముకొని డబ్బుచేసుకోవచ్చును. పైగా ఈధనంమీద ఆదాయంపన్ను వుండదు. సేవింగ్స్ స్టాంపులనుకొని తేనెటీగలమాదిరిగా క్రమంగా మీరు కూడబెట్టుకోగలరు. సేవింగ్స్ స్టాంపులు 1 రూపాయి. 8 అణాలు. 4 అణాలు ఖరీదులలో అమ్మబడును. ఇవి పెరిగిన తరువాత నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లుగా మార్చుకోవచ్చు.

సర్టిఫికేటులను, స్టాంపులనుకూడా సులువుగా ప్రభుత్వపు అనుమతివున్న ఏజంటులవద్దగాని, సేవింగ్స్ బ్యూరోలలోగాని, పోస్టాఫీసులలోగాని కొనవచ్చును.

## తేనెటీగలులాగ కూడబెట్టండి.

AAA 1237 TG

"వనమాల లాగా ప్రేమచూపించలేక పోయిందిరా...అంతే నంటావుగా...అదేనా నువ్వు చెప్పే మాట"

"నీ మొఖం నీకేం తెల్సు. ఖజాంచీ చూడు... పెకిల్ క్లాష్. జమీందారులో గూబ గుయ్ మన లా హీరోకీ...నీయిష్టం ఏసినిమా అన్నా చూడు. మొదు లడాయి-తర్వాత మొహబ్బత్" అన్నాడు. సీతాయ్ స్కూలు ఫైనలు ఆనర్సు క్లాసులాగా మూడేళ్లు చదివి, ఇంకా దండయాత్రలు...పై క్లాసుల్లో...యిప్పటికి సాగిస్తున్నా...సినీఫీల్డులో ఆరిందా—

శాంతారాంకి ఎంతమంది భార్యలు...

కిస్మత్‌లో ముంతాజ్ శాంత ఎంత బాగా ఏడ్చింది...అన్నిటికీ...యీ సంగతులు తెలుసుకోవాలంటే...మావాడొక నిఘంటువు అన్న మాట,

మిర్రర్ మావాడి కళ్ళకి ఒక మెరుపు.

ఫిల్మిండియా, ఓ గ్రేట్ యిరీడియా.

నాన్న మనియార్డరు పంపాడా...ఆ రోజున వాడి చేతిలోపడి ఈ పేపర్లు మిఠాయిపొట్లాలు కట్టుకోవటానికి తగిన స్థితిలోకి రావలసిందే.

సామాన్యంగా అంటాడు "ఒరేయ్, అబ్బీ నే చెప్పేవ రకపు ప్రేమలోని మజా నీకేం తెల్సురా. పిచ్చి నాన్న ఎవత్తెనో కట్టాడని, అదే ...నీకొక దేవత అయిపోయిందిరా"

మాటల్లో కనీసం సినీమా పేర్లన్నీ...అన్నీ కాకపోయినా, కొన్ని అయినా సరే...రావలసిందే.

చాలా శ్రద్ధగా వింటోంది సరోజ. దాని దీక్ష పట్టుదల చూస్తే నిజంగా, గజనీ మహమ్మద్ జ్ఞాపకాని కొచ్చాడు. ఇద్దరికీ తేడా, ఏం, లేదు... వాడు మగాడయి పుట్టాడు... ఈవిడ ఆడదయి పుట్టింది.

మళ్ళీ పురాణ కాలక్షేపం ప్రారంభించా...

"అతే ఆ తాసిల్దార్ గారి అమ్మాయి, నీకు తగదంటావ్" అన్నా.

"ఇంకా సందేహమేలా" అన్నాడు సీతాయ్.

"ఒరేయ్, ఆ అమ్మాయిలో కన్నా యింకా మాకి పాలుపోసే నరసమ్మలో మాంచి వయ్యారం ఉందిరా. నిజంగా పాలతట్ట నెత్తిన పెట్టుకుని పోతుంటే. వెనక వైపునుంచి చూడు...కృష్ణప్రేమ జ్ఞాపకాని కొస్తుందిరా"

"నీ మొఖం...వెధవ తెలివి తేటలు నువ్వూను. ఎందులో, లేకపోయినా, యిందులో ప్రవీణత సంపాదించావ్. ఎలాగయినా సరేకాని ఆ నారి ఎల్లా వుంటుందిరా" అన్నా సీతాయితో.

"ఫర్వాలేదుగాని వత్తి బెదురుగొడ్డు" నిజానికి రసాయన విద్యార్థి కూడా అంతగా విడమర్చి చెప్పలేడు. మావాడు ఆ పిల్లల్లో రకాలు కనిపెట్టినట్టు.

"అయిందా ఉపోద్ఘాతం" అంది సరోజ.

"ఏం, అలా అడుగుతున్నావ్. చెపుతున్నాగా విను. ఒక ఒక రకంగా అయినట్టే."

"ఇక కథా ప్రారంభం, కానియ్యండి" మనం ఎదురు చెప్పటానికి వీలులేదు. చండశాసనాలు పుట్టుకు వస్తాయి. సీతాయ్ నిజమే అన్నాడు ఏదో నాన్న కట్టబెట్టాడని చేసుకున్నా గాని..ము. ఈ హిట్లర్ గాడి చెల్లెల్ని ఎవడు చేసుకుంటాడు?

మళ్ళీ చెప్పటం ప్రారంభించా—మా పినతల్లి కూతురు బాగానే చదువుకుంది. ఏదో ఆస్థి చదువు ఉన్నవాడని వాడికి పిల్లనిస్తే బాగుంటుందని, మా పిన్ని ఎన్నోసారు అంది. ఇంకేం. అదీ కాకుండా మా నళిని వచ్చి, స్వయంగా తన అభిప్రాయాన్ని, కోర్కెను తెలియచెప్పింది.

ఐతే నళిని, సీతాయ్‌ని ప్రేమిస్తోందన్నమాట. మావాడి శృంగార రుచికి నళిని సరిపోతుందా...

ఫట్టుగా.

బెస్టుగా.

"ఐతే నువ్వొక ఘనకార్యం చెయ్యాలి, చెల్లాయ్" అన్నా. ఏమిటన్నట్టుగా చూసింది. కష్టం, ఏం లేదమ్మా వాడికి సినీమాలో మొహబ్బత్ మోడల్స్‌ల పిచ్చ యెక్కింది. అది వదిలించాలి. నువ్వు" అన్నా.

రహస్యంగా రహస్యోపదేశం చేశాను. ఉన్నట్టుండి సరోజ అంది "ఐతే మీరు ప్రణయసంధాన కర్తలన్నమాట. చెల్లెలికోసం, స్నేహితుడ్ని శోకరా అనిపించారన్న మాట. స్నేహితుణ్ణే అలా చేసారుగా యిక నన్నేం చేస్తారో"

"నిన్నేం చేసాన," ఎంతో వినయంగా అడిగా.

"ఐతే మీ స్నేహితుడిపేరు చెప్పుకుని కొంప దీసి ఆ తాసిల్దారుగారి అమ్మాయితో మీరేం ప్రణయం సాగించలేదు గదా" అంది.

"ఛా, ఛా, మీ అమ్మమ్మ చచ్చినంత ఒట్టు. వాళ్ళ అమ్మమ్మ, మా ఆవిడ పుట్టకమును పే పదేళ్ల ముందు చచ్చింది.

మళ్ళీ నా పురాణంలోకి వస్తా. ఐతే ఎంతవరకు చెప్పానంటావ్. ఆ.ఆ. జ్ఞాపకంవచ్చిందిలే, నువ్వు నోరుమూసుకో.

ఈ యుద్ధపురోజులలో, బాగుచేయబడిన గడియారం,
కలం, క్రొత్తదానివలెనే యుండును.



అందుకని, మీ గోడ గడియారాలను, టైంపీసులను,
చేతిగడియారాలను, కలాలను, నమ్మకంగా బాగుచేయుటకు,
క్రొత్తసామానులు వేయుటకు, దిగువ కంపెనీ కొసంగుడు.

# JALAL & SONS

(CONTR: TO GOVTS: OF INDIA HYDERABAD AND MYSORE)

| H.O. RATTAN BAZAAR | ABID ROAD | MOUNT ROAD |
| --- | --- | --- |
| MADRAS | HYDERABAD | MADRAS |

ఎంతవరకు అయిందో, ఆ ఆఖరి వాక్యాన్ని మా ఆవిడ చెప్పాలని నోరు తెరచింది. అల్లా అనటంతోటే, ఆలీబాబాలో గుహ, "ఒంద్ హోజా" అంటే మూసుకుపోయినట్టుగా, నోరు మూసుకుపోయింది దానంతట అదే.

సరిగ్గా గురుతేదు కాని, అవ్వాళ ఆదివారం అనుకుంటా. సీతాయ్, నేనూ యిద్దరమే.

ఆ దారివెంట వస్తున్నాం. నళిని మా ముందు నుంచే వాళ్ళ యింటికి వెడుతోంది. నేనూ పక్క సందులోకి మా యింటివైపు దారితీసా. సీతాయ్ ఆ రోడ్డువెంటే వాళ్ళ యింటికి బయలుదేరాడు.

నాకు ఆ తర్వాత అంటే, నళినీ, సీతాయ్‌ల, వివాహం జరిగిం తర్వాత, మా సీతాయ్ తన ప్రణయ జీవితంలోని సంఘటన్ని ఈవిధంగా నాతో చెప్పాడు.

"నా ఆశయాలకి అనుగుణ్యంగా యీ భార్య దొరికిందిరా. అవ్వాళ మీ యింటికి పొయ్యావా. ముందు మీ నళిని వెనకాలే నేనూ పోతున్నాం... పూలు కింద ఒలకపోసుకుంది. మనవాళ్ళేగదా అని, ఒరేయ్ రామం, నిజం చెపుతున్నా "ఎక్కడి నుంచి నళినీ" అన్నా.

"నీకెందుకు" అంది కోపంగా.

"ఆ మాత్రం చెప్పకూడదూ, ఐనా నువ్వు పరాయిదానివి కావుగా నా దానివే" కళ్లు ఎర్రబారినయి నళినికి. ఆమాత్రం ధైర్యం చేయకపోదునురా పరిస్థితులు అంతవరకు రాకపోతే. ఆ రోజు క్రితమే మీ బాబాయి, నళినిని పెళ్ళి చేసుకుని సంబంధం కలుపుకోమంటూ వచ్చాడు.

అందుకనే ధైర్యంచేసి అన్నా "నీకూ, నాకూ మోహబత్తీ" అన్నా.

ఏమనుకుందో, ఏమిటో "మోయ్‌బత్తీ ఆ మొహబ్బత్తా" అంటూ అబ్బ చెప్పలేనురా—

కళ్ళు గిరగిర తిరగాయి. దవడ, డబల్ యిడ్లీ అయింధి. దాంతో రెండు మూడు గాజులుకూడా పగిలిపోయాయి.

అంతే మర్నాడు మా నాన్నదగ్గిర నళినిని పెళ్లి చేసుకుంటానన్నాను.

అయిపోయింది అది గొందరగా. మళ్ళీ నాకేం గుబులు వస్తుందో అని మా నాన్నకి భయం.

సీతాయ్ చెప్పింది యిదే నన్నాను.

బిత్తరపోయి చూసింది సరోజ.





తలవెండ్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెండ్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్ట తల, పేనుకొరుకు, ఇంకను తలవెండ్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండి రీటాయే వాడుడు.

రీటా హిందూదేశమంతటా దొరకును. వెల సీసా 15 అణాలు.